ప్రతి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గుంటూరు
పల్నాడు
ఆదివారం 08 ఫిబ్రవరి 2026 - పేజీలు 8

అంగరంగ వైభవంగా

ప్రారంభించిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు

# కొండవీటి ఉత్సవాలు



**యడ్లపాడు మేజర్ న్యూస్ :** ప్రపంచ పర్యాటక కేంద్రం గా ప్రసిద్ధి చెందిన కొండవీడు కొండ మీద ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రెండు రోజుల పాటు నిర్వహించ తలపెట్టిన కొండవీడు ఉత్సవాలు ఘనంగా, అంగరంగవైభవంగా ప్రారంభమైనాయి. ఈ ఉత్సవాలను కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. తొలుత మొట్టమొదటిసారి కొండవీడు విచ్చేసిన కేంద్ర రాష్ట్ర మంత్రులకు స్థానిక శాసనసభ్యులు,మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా, ఆర్డీవో మధులత లు పూల బొకే లు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. అనంతరం కాఫీ రంగంలో పేరుగాంచిన అరకు కాఫీ స్టాల్ ప్రారంభించారు.

మిగతా 3లో

# శ్రీశైలం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు

## మంత్రి నారా లోకేష్ కు ఆహ్వానం

**మంగళగిరి మేజర్ న్యూస్ :** శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ఫిబ్రవరి 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు 11 రోజుల పాటు జరగనున్న మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కు ఆహ్వానం పలికారు. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆలయ బోర్డు ఛైర్మన్ రమేష్ నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు మంత్రి లోకేష్ కు ప్రత్యేక ఆశీర్వచనాలు ఇచ్చారు. స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. మహానందిలో జరిగే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు కూడా మంత్రి నారా లోకేష్ ను ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆహ్వానించారు.



# లడ్డు రాజకీయాలకు స్వస్తి పలకండి : పౌర సంస్థల విజ్ఞప్తి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అప్పుల ఊబిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ లో విద్యా, వైద్య రంగాల బలోపేతానికి అభివృద్ధి దిశగా పయనించేందుకు లడ్డూ రాజకీయాలకు స్వస్తి పలికి మెరుగైన పాలన అందించాలని పౌర సంస్థలు విజ్ఞప్తి చేశాయి. ఈనెల 7వ తేదీన విజయవాడలోని దాసరి భవన్ లో పౌర సంస్థల ఆధ్వర్యంలో రాష్ట్ర రాజకీయాలు - చట్టబద్ధ పాలన అనే అంశంపై జరిగిన చర్చా గోష్టికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డా॥ పి.వి. రమేష్ ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ దాదాపు 16 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, ప్రతి పౌరునిపై 3 లక్షలకు పైగా రుణభారం ఉందన్నారు. మాజీ ఐఏఎస్ అధికారి, లిబరల్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు విజయ్ కుమార్ జి.ఎస్.ఆర్.కె.ఆర్. ప్రసంగిస్తూ రాష్ట్రంలో పాలన రాజ్యాంగ బద్ధంగా చట్టబద్ధంగా కాకుండా రాజకీయ పాలన చేస్తూ, ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ మతోన్మాదాన్ని రెచ్చగొట్టడానికి లడ్డు రాజకీయాలను పదేపదే తెరపైకి తెస్తున్నారన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ప్రసంగిస్తూ గ్రీకు తత్వవేత్త అరిస్టాటిల్ పేర్కొన్నట్లుగా పాలకులు వ్యాపారులైతే ప్రజలు బిక్ష గాళ్ళుగా మారతారనే సూక్తి నేడు వాస్తవ రూపంలో ఆంధ్రప్రదేశ్ లో దర్శనమిస్తుందన్నారు.

3 లో




# విజ్ఞాన్ మహోత్సవ్ వేదికపై

## "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా యూనిట్ సందడి

**గుంటూరు మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జరుగుతున్న జాతీయస్థాయి 19వ ఎడిషన్ "విజ్ఞాన్ మహోత్సవ్ 2కే26" ముగింపు కార్యక్రమాలు అత్యంత ఉత్సాహంగా సాగాయి. ఇప్పటికే క్రీడా పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలతో కళకళలాడుతున్న మహోత్సవ్ వేదికపై "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా యూనిట్ సందడి చేయడంతో విద్యార్థుల్లో మరింత ఉత్సాహం నెలకొంది. సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా హీరో సంతోష్ శోభన్, హీరోయిన్ మానస వారణాసి ఈ మహోత్సవానికి హాజరై విద్యార్థులతో కలిసి స్టెప్పులు వేసి వేదికను ఉర్రూతలూగించారు. ముఖ్య అతిథిగా హాజరైన హీరో సంతోష్ శోభన్ మాట్లాడుతూ, "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా ఫిబ్రవరి 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందని తెలిపారు. హీరోయిన్ మానస వారణాసి మాట్లాడుతూ, "కపుల్ ఫ్రెండ్లీ" సినిమాలో తన పాత్ర కథలో కీలకంగా ఉంటుందని, ప్రేక్షకులకు దగ్గరగా అనిపించే పాత్రగా ఇది నిలుస్తుందని తెలిపారు. మూవీ ప్రేమకథతో పాటు డ్రామా, హ్యూమర్ అన్నీ మేళవింపుతో రూపొందించామని చెప్పారు. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ పీ. అజయ్ కుమార్ రాజు నిర్మించారని తెలిపారు. రచయిత దర్శకుడుగా అశ్విన్ చంద్రశేఖర్, సంగీత దర్శకుడిగా ఆదిత్య రవీంద్రన్, ఎడిటర్‌గా గణేష్ శివ, సినిమాటోగ్రాఫర్ (డీవోపీ)గా దినేష్ పురుషోత్తమన్, ఆర్ట్ డైరెక్టర్‌గా మైకేల్ పనిచేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా

# మల్లేశ్వరుడి గ్రామోత్సవం



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం నుండి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజులో భాగంగా ఉదయం స్వామివారికి పెళ్లికుమారుడి ఉత్సవం శోభాయమానంగా నిర్వహించారు. గణపతిపూజ. పంచామృత అభిషేకం చేశారు.

మిగతా 3లో

# గంజాయి గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్ట్

## - వివరాలు వెల్లడించిన సౌత్ డిఎస్పి

**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్ :** రహస్యంగా గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు వ్యక్తులను కాకుమాను పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. అరెస్ట్ వివరాలను సౌత్ డిఎస్పి భానోదయ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా గంజాయి సంబంధిత అక్రమ కార్యకలాపాలను నిర్మూలించడమే లక్ష్యంగా పాత నేరస్తులు, గంజాయి కేసుల్లో పాల్గొన్న నిందితులు, ఇతర అనుమానితుల కదలికలపై జిల్లా పోలీసులు కఠిన నిఘా పెట్టి దాడులు నిర్వహిస్తున్నారు. ఈ చర్యల్లో భాగంగా ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాకుమాను పోలీస్ స్టేషన్ ఎస్సై ఏకానాథ్ తమ సిబ్బందితో కలిసి కాకుమాను పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో గుంటూరు నుండి బాపట్లకు పెదనందిపాడు కాకుమాను బాపట్ల రహదారి మీదుగా గంజాయిని అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారంతో కాకుమాను శివారు కరుణ రూరల్ గోడౌన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గుంటూరు వైపు నుండి వస్తున్న ఆటోను ఆపి తనిఖీ చేయగా, ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరిలో ఒక వ్యక్తి పోలీసులను గమనించి పారిపోగా, మరొక వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని లగేజ్ బ్యాగ్‌ను తనిఖీ చేయగా గంజాయి లభ్యమైంది. ఈ మేరకు గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పట్టుబడిన వ్యక్తి జువైనల్ కావడంతో న్యాయస్థానం ఆదేశాల మేరకు అతడిని జువైనల్ హోమ్‌కు తరలించారు. దర్యాప్తులో భాగంగా జువైనల్ ఇచ్చిన సమాచారం మేరకు పారిపోయిన వ్యక్తి దేవరకొండ వెంకట రంజిత్ కుమార్



(బాపట్ల)గా గుర్తించడంతో పాటు, మరికొంత మంది గంజాయి వ్యాపారంలో పాల్గొంటున్నట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ మేరకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నిఘా కొనసాగించారు. ఈ నెల 6న సాయంత్రం సుమారు 4.00 గంటలకు కాకుమాను పోలీస్ స్టేషన్ పరిధిలోని బాపట్ల పెదనందిపాడు రహదారిలో ఉన్న డంపింగ్ యార్డు వద్ద గంజాయి కార్యకలాపాలు జరుగుతున్నాయనే సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని అనుమానాస్పదంగా ఉన్న ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, వారి వద్ద గంజాయి లభ్యమైంది. వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా, వారు విశాఖపట్నం మరియు ఒరిస్సా ప్రాంతాల నుంచి గంజాయిని అక్రమంగా తెచ్చి బాపట్ల, మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు అంగీకరించారు. ఈ కేసులో దేవరకొండ వెంకట రంజిత్ కుమార్ (ఏ2) బాపట్ల అరెస్ట్ చేశారు. ఇతనిపై 2025లో పటమట పోలీస్ స్టేషన్, విజయవాడలో గంజాయి కేసు నమోదై ఉంది. జూటు చైతన్య పరమేశ్వరరావు (ఏ3) బాపట్ల, జొన్నకూటి ఉదయ కిరణ్ ఏ యుకె (ఏ4) మచిలీపట్నం.. ఇతనిపై 2025లో చిలకలపూడి పోలీస్ స్టేషన్, కృష్ణా జిల్లాలో గంజాయి కేసు నమోదై ఉంది. అలాగే మల్లెల ఆరాధన రాజా ఏ రాజా (ఏ5) బాపట్ల, పొట్లూరు గణేష్ ఏ బుడ్డ గణేష్ (ఏ6) బాపట్ల అను వారిని అరెస్ట్ చేసి సుమారు 4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డి.ఎస్.పి వివరించారు. విచారణలో నిందితులు కళాశాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని మొదట ఉచితంగా లేదా తక్కువ ధరకు గంజాయి అందించి అలవాటు చేసి, అనంతరం అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు, అలాగే విశాఖపట్నం ఒరిస్సా ప్రాంతాలకు వెళ్లి గంజాయిని తెచ్చి స్థానికంగా చిన్న పొట్లాలుగా చేసి విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. అరెస్టు అనంతరం వారిని కోర్టులో హాజరు పరిచినట్లు డిఎస్పీ పేర్కొన్నారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, కాకుమాను ఎస్సై ఏకానాథ్, పోలీస్ సిబ్బంది నరసింహ, అశోక్, ప్రసాద్, శ్రీను, చిరంజీవి తదితరులను డీఎస్పీ అభినందించారు.

# ప్రతి బుల్లెట్ లక్ష్యాన్ని ఛేధించాలి

## - ఏ ఆర్ ఏఎస్పి హనుమంతు



**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్ :** పోలీసులు విపత్కర సంఘటన సమయంలో కాల్పులకు పాల్పడితే ప్రతి బుల్లెట్ గురి తప్పకుండా లక్ష్యాన్ని ఛేదించాలని ఏ ఆర్ ఏఎస్పి హనుమంతు సూచించారు. గుంటూరు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు, మేడికొండూరు పోలీసు స్టేషన్ పరిధిలోకి వచ్చే పేరేచర్ల ఫైరింగ్ రేంజ్‌లో ఫైరింగ్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ... విధి నిర్వహణలో సంక్లిష్టమైన మరియు సవాలుతో కూడిన పరిస్థితులను నమ్మకంగా, వృత్తి నైపుణ్యంతో ఎదుర్కోవడానికి పోలీసు సిబ్బందికి వీలు కల్పించడంలో ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు చాలా ఉపయోగకరంగా ఉంటాయని ఆయన నొక్కి చెప్పారు. ప్రతి పోలీసు అధికారికి వారికి కేటాయించిన ఆయుధాల పనితీరు, సాంకేతిక అంశాలు మరియు సరైన వినియోగం గురించి పూర్తి జ్ఞానం ఉండాలని ఆయన సూచించారు. ఫైరింగ్ రేంజ్‌లో, భద్రతా చర్యలు, క్రమశిక్షణ మరియు దృష్టి సారించిన లక్ష్య కాల్పులకు సంబంధించి పోలీసు సిబ్బందికి ప్రత్యేక సూచనలు ఇవ్వబడ్డాయి. ప్రతి బుల్లెట్ ఉద్దేశించిన లక్ష్యాన్ని తాకినప్పుడు పోలీసు దళం యొక్క వృత్తిపరమైన సామర్థ్యం స్పష్టంగా ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. గుంటూరు ఏ.ఆర్ ఫోర్స్ నుండి 150 మంది అధికారులు, సిబ్బంది ఈరోజు కాల్పుల విన్యాసంలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ గురుకులాల్లో 202627 ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**దుర్గి మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి నూతన ప్రవేశాల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమరనాథ్ తెలిపారు. ఈ మేరకు శనివారం దుర్గి మండలంలో కార్డ్స్ బాలబాట ఏరియా కోఆర్డినేటర్ ఏసీఓ కుక్కమూడి ప్రమీలతో కలిసి ఆయన ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రవేశాల ప్రక్రియ సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో ఐదో తరగతి, ఇంటర్మీడియట్‌తో పాటు 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఉన్న ఖాళీల భర్తీకి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూతన ప్రవేశాల కోసం ప్రభుత్వం ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసిందని స్పష్టం చేశారు. దరఖాస్తులను కార్డ్స్ బాలబాట ద్వారా మాత్రమే స్వీకరిస్తున్నామని, ఫిబ్రవరి 19 చివరి తేదీగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన గ్రామీణ నిరుపేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం




చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలు తెలుసుకోవాలనుకునే విద్యార్థులు లేదా వారి తల్లిదండ్రులు కింది ఫోన్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు. సంప్రదింపు నంబర్లు : 63041 75424, 81214 07397.

# మండల అభివృద్ధికి అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి

## - వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోండి
## - ఎంపీపీ కళ్ళం వీర భాస్కర్ రెడ్డి




**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అన్ని గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వ శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని, వేసవిలో నీటి యొద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షులు కళ్ళం వీర భాస్కర రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జరిగిన తొలి సమావేశం కావడంతో ముందుగా ఆయన పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పంచాయతీలకు పుష్కలంగా నిధులు అందుతున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను వినిపించారు. ఎంపీడీవో రత్నం సమావేశాన్ని నిర్వహించారు. తహసీల్దార్ నగేష్ మాట్లాడుతూ మండలంలో రీ సర్వే జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు గమనించాలన్నారు. సర్వే దశలోనే లోపాలు ఉంటే స్థానిక సర్వే బృందం, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా రాజముద్రతో అందిస్తున్నా మన్నారు. వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తమ పంటలను ఈ క్రాప్ లో నమోదు చేసుకుంటే అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఇతర శాఖల అధికారులు కూడా వారి నివేదికలను, ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి సభ్యురాలు సిరిగిరి చంద్రకళ, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.



## లడ్డు రాజకీయాలకు స్వస్తి పలకండి : పౌర సంస్థల విజ్ఞప్తి



**మొదటి పేజీ తరువాయి**

జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రీఫామ్స్ నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో శాసనసభ్యులు 2024 లో 79 శాతం మంది క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారన్నారు మాజీ ఎమ్మెల్సీ సభ్యులు కె.యస్.లక్ష్మణరావు ప్రసంగిస్తూ ప్రతిపక్షాల సద్విమర్శలను అధికార పార్టీ స్వీకరించాలని, శాసనసభకు ప్రతిపక్షం హాజరై ప్రజావాణిని బలంగా వినిపించాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు, రిటైర్డ్ ఐ.ఆర్.ఎస్.అధికారి, రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పులేటి దేవి ప్రసాద్ ప్రసంగిస్తూ రాజ్యాంగంలో పేర్కొన్న లౌకికవాదం, ఫెడరలిజం, సామ్యవాదాలకు నేడు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. చర్చా గోష్టిలో పాల్గొన్న వక్తలందరూ సంఘీ భావంగా చేతులు పట్టుకుని లడ్డూ రాజకీయాలను నిరసిద్దామని, రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పయనించడానికి అడుగులు వేద్దామని నినదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజీ, బీపీ మండల్ సేన రాష్ట్ర అధ్యక్షులు డా॥ ఆలా వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిరెడ్డి హనుమంత రెడ్డి, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, జన చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి, విశ్రాంత అడిషనల్ డైరెక్టర్ పరిశ్రమల శాఖ ఏవి పటేల్, కామ్రేడ్ జి.ఆర్.కె పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ళ నారాయణరావు, సిపిఐ కేంద్రకార్యదర్శి వర్గ సభ్యులు అక్కినేని వనజ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.దుర్గ భవాని తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## వైభవంగా మల్లేశ్వరుడి గ్రామోత్సవం



**మొదటి పేజీ తరువాయి**

అనంతరం ఉత్సవ మూర్తిని పెళ్లికుమారుడిగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాత్రి 7 గంటలకు మల్లేశ్వరుడి గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో మహిళల కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామోత్సవంలో పెళ్లికుమారుడిని దర్శించిన భక్తులకు పవిత్ర చేకూరి సకల శుభములు అందుకుంటారనేది భక్తుల నమ్మకం. పట్టణానికి చెందిన జంజనం నాగేంద్రరావు, విజయలక్ష్మి దంపతులు పెండ్లికుమారునికి మధుపర్కములు సమర్పించారు. మంగళగిరికి చెందిన అంబటి వెంకట సుబ్బారావు కుమారుడు విశ్వేశ్వరరావు, జక్కా వెంకటరత్నం కుమారుడు నాగ వెంకట గోపాలరావు స్వామివారి గ్రామోత్సవ కైంకర్యపరులుగా వ్యవహరించారు. కార్యక్రమ ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి నామని గోపి పర్యవేక్షించారు.



## అంగరంగ వైభవంగా కొండవీటి ఉత్సవాలు... ఉత్సవాలు ప్రారంభించిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు...





















**మొదటి పేజీ తరువాయి**

అనంతరం ఘాట్ రోడ్ ప్రారంభం లో ఏర్పాటు చేసిన హేలీ రైడ్ తిలకించారు. అనంతరం ఘాట్ రోడ్ గుండా ప్రయాణించి కొండపైకి చేరుకుని కేంద్ర సమాచార శాఖ ఏర్పాటు చేసిన వందేమాతరం ఛాయా చిత్ర ప్రదర్శన ప్రారంభించారు. తదనంతరం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫలపుష్ప ప్రదర్శన,అమరావతి నమూన సైకత శిల్పప్రదర్శన తిలకించి గొలుసు కట్టు చెరువులలో ఏర్పాటు చేసిన బోటింగ్ వద్దకు వెళ్ళి స్వయంగా బోటు షికారు చేశారు. అక్కడనుండి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు. కొండవీడు కొండపై పర్యాటకుల సందడి చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సభలో తొలుత కేంద్ర మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ కొండవీడు అభివృద్ధికి సహకరిస్తామని పేర్కొన్నారు.అనంతరం రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి మాట్లాడుతూ పర్యాటకంగా అభివృద్ధి చెందిన కొండవీటి కొండ పై ఉన్న దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం తరపున తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర గ్రంథాలయ కమిషన్ చైర్మన్ కోటేశ్వరరావు, రాష్ట్ర శిల్పారామం చైర్‌పర్సన్ మంజులా రెడ్డి, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఇతర సీనియర్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో వ్యవసాయ అధికారులు తనిఖీలు

### - మన గ్రోమోర్ లో అమ్మకాలు నిలిపివేత



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా పిడుగురాళ్ల సబ్ డివిజన్ పరిధిలోని ఇరికేపల్లి ఎరువుల దుకాణాలపై వ్యవసాయ శాఖ అధికారులు శనివారం మెరుపు దాడులు నిర్వహించారు. జిల్లా వ్యవసాయాధికారి ఆదేశాల మేరకు డివిజన్ లోని పిడుగురాళ్ల, మాచవరం, దాచేపల్లి మండలాల్లో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఎరువుల కృత్రిమ కొరతను సృష్టించినా, అధిక ధరలకు విక్రయించినా సహించేది లేదని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు. సత్తెనపల్లి, మాచర్ల, క్రోసూరు ఏడీఏల నేతృత్వంలోని బృందాలు దాచేపల్లి లోని పలు దుకాణాలను తనిఖీ చేయగా, దుకాణాల్లో కొన్ని ఉల్లంఘనలు గుర్తించారు.నిల్వల వ్యత్యాసం ఉన్న కారణంగా అట్టి దుకాణాల్లో విక్రయాల నిలిపివేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. దాచేపల్లి లోని మన గ్రోమోర్ లో ఫారం ా లేని కారణం గా సుమారు రూ.2,49,505 విలువ గల 116 లీటర్ల మన సాయిల్ అనే బయో స్టిములంట్ మందు అమ్మకాలను నిలుపుదల చేయించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫారం-ఓ, స్టాక్ రిజిస్టర్లను నిర్వహించడంలో పూర్తిగా విఫలమైనట్లు ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల ఏడీఏ శ్రీ బత్తుల శ్రీ కృష్ణ దేవ రాయలు మాట్లాడుతూ రైతులకు నిర్ణీత ధర కంటే ఒక్క రూపాయి ఎక్కువకు అమ్మినా, నిల్వలలో అక్రమాలకు పాల్పడినా అట్టి డీలర్లపై ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతీ డీలర్ తప్పనిసరిగా స్టాక్ బోర్డులను ప్రదర్శించాలని, రైతులకు రశీదులు ఇవ్వాలని సూచించారు. ఈ తనిఖీల్లో సత్తెనపల్లి ఏడీఏ బోయపాటి రవి బాబు, క్రోసూరు ఏడీఏ శ్రీమతి మస్తాన్నమ్మ, మాచర్ల ఏడీఏ శ్రీ జగదీశ్వర రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు మండల వ్యవసాయాధికారులు శ్రీమతి సంధ్యారాణి పిడుగురాళ్ళ, శ్రీ వెంకటేష్ దాచేపల్లి, శ్రీమతి రావమ్మ మాచవరం, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్య నిర్వహణకు ప్రజలు సహకరించండి : కమీషనర్ అప్పలనాయుడు



**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణం లోని 29 వ వార్డు సుగాలి కాలనీ, వడ్డెర కాలనీ సుల్తానాబాద్, తదితర ప్రాంతాల్లో మున్సిపల్ కమీషనర్ అప్పలనాయుడు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు తో కలిసి ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ముందుగా సుల్తానాబాద్ మెయిన్ రోడ్డు కాలువను పరిశీలించి కాలువలో చెత్త ఇతర వ్యర్థాలు నిల్వ ఉండకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. కాలువలను పరిశీలించి కాలువలలో సిల్ట్ పేరుకుపోకుండా చూడాలని సూచించారు. కాలువల పైన నాపరాళ్ళు ఇతర ఆక్రమణలు చేయడంతో పాటు రోడ్డుపై ఇసుక, కంకరు వంటివి పోసిన వారికి రూ.2000 చొప్పున ముగ్గురికి జరిమానా విధించారు. కాలువపై ఆక్రమణలు చేసి పారిశుద్ధ్య విధులకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవని స్థానికులకు తెలియజేశారు.

ఆ ప్రాంతాల్లో జరుగుతున్న మంచినీటి సరఫరా పై స్థానికులను ఆరా తీశారు. చెత్త సేకరణ, చెత్త తరలింపు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. దోమల నివారణ కోసం యాంటీ లార్వా స్ప్రేయింగ్ చేయించారు. సిల్ట్ తొలగించిన ప్రాంతంలో బ్లీచింగ్ చల్లించారు. అసిస్టెంట్ ఇంజనీర్ కళ్యాణ్, ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ దార రాజేష్, శానిటరీ సెక్రటరీ గీతిక, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మిక రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ఫిబ్రవరి 12న జరిగే సమ్మెను జయప్రదం చేసేందుకు మైక్ ప్రచారం



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయ ప్రదం చేయాలని కోరుతూ దుగ్గిరాలలో మైక్ ప్రచారాన్ని ప్రారంభించారు. ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని మైక్ ప్రచారంతోపాటు సెంట్రల్ వైర్హౌస్ ముఠా కార్మికులు, రిక్షా,కార్మికులు తో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎల్ లక్ష్మీనారాయణ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి రమణ పాల్గొని మాట్లాడారు. కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ల. గా మార్చిందని దీనివల్ల కార్పొరేట్లకు లాభం చేకూరుతుందన్నారు. నాలుగు కోడ్లను అమలు చేయడం వల్ల కార్మికులను దోచుకునే అవకాశం ఉంటుందన్నారు .రోజువారి వేతనం 178 రూపాయలు ప్రకటించి , పని భారాన్ని 10 గంటలకు పెంచిందని, అన్నారు. విద్యుత్తు సవరణ బిల్లును విత్తన సవరణ బిల్లును బడ్జెట్ సమావేశాల్లో ఆమోదించడానికి కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలని లేబర్, కోడ్ల.కు. వ్యతిరేకంగా పోరాడాలని అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ సమితి కిసాన్ మోర్చా సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. కార్పోరేట్ల ఒత్తిడితోనే పాలకవర్గం లేబర్. కోడ్లు తెచ్చిందని కార్మిక వర్గాన్ని మరింతగా దోచుకోవడానికి ఇప్పుడున్న కార్మిక చట్టాలు అడ్డుగా ఉన్నాయని వాటిని తొలగించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఈ లేబర్ కోడ్లు తెచ్చిందని అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కోట్లాదిమంది పేదలు ఉపాధి పొందుతున్నారని, వలసలు నివారించబడ్డాయని పేదల ఆదాయం పొందుతున్నారని అటువంటి పథకాన్ని పేరు మార్చి జి రామ్ జి చట్టాన్ని స్కీం పథకం గా మార్చిందని చెప్పారు .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలను తిప్పుకొట్టేందుకు ఫిబ్రవరి 12న జరిగే రాష్ట్రవ్యాప్తంగా జరిగే సమ్మె. కు కార్మికులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు .కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు, సిఐటియు మండల కార్యదర్శి జి శ్రీనివాసరావు ,రత్నాకర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 12 న జరిగే దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి




**తెనాలి, మేజర్ న్యూస్ :** లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ, సిఐటియు జిల్లా కార్యదర్శి జి రమణ విజ్ఞప్తి చేశారు. శనివారం కొల్లిపరలోని పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన ప్రచార యాత్రలో ఆమె మాట్లాడుతూ అంగనవాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులు, జశ్చీ లను కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ అమలు అయితే ఇప్పుడు ఉన్న హక్కులు కూడా హరించబడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సాంబీ రెడ్డిమాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, పంచాయతీ కార్మికుల టెండర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని నూతన విత్తనం చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించవద్దని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు జయప్రద, నిర్మల జ్యోతి, సంతోష్ కుమారి, లావణ్య రమేష్ రామయ్య, ఏడుకొండలు.

# వైభవంగా వెంకటేశ్వర స్వామి వారి వ్రతాలు

**వినుకొండ మేజర్ న్యూస్ :** మాఘమాస పర్వదినాన్ని పురస్కరించుకొని వినుకొండ శ్రీనివాసనగర్ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సహకారంతో, వెంకటేశ్వర స్వామివారి ఉచిత, సామూహిక వ్రతమహోత్సవాలు దివ్యంగా జరిగాయి. ఆలయ అర్చకులు శ్రవణ్ పర్యవేక్షణలో, పురోహితులు వడ్డేంగుంట శేఖర్ సహకారంతో 60 మంది జంటలు పైగా పాల్గొన్న ఈ వ్రత మహోత్సవాలు వేద మంత్రోచ్చారణలు, గోవింద నామాలతో ఆలయ ప్రాంగణం హోరెత్తగా మంగళ వాయిద్యాల మధ్య వైభవంగా కన్నుల పండుగ గా జరిగాయి. తదుపరి భక్తులకు స్వామి వారి తీర్థప్రసాదాలు మరియు అన్న ప్రసాదం అందించారు ఆలయ అర్చకులు శ్రవణ్ మాట్లాడుతూ ఈ మాఘమాసంలో ఈ వ్రతం చేయడం వల్ల విశేష ఫలితాలు మరియు స్వామివారి ఆశీస్సులు లభిస్తాయన్నారు. విశ్వహిందూ పరిషత్ పల్నాడు జిల్లా అధ్యక్షులు భాగవతుల రవికుమార్ మాట్లాడుతూ మన పూర్వీకులు, రుషులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాలు విశేషమైనవని, సర్వజన హితాన్ని కోరుకునే హిందూ ధర్మాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉన్నదని, విశ్వహిందూ పరిషత్ చేపడుతున్న కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసేందుకు సహకరించిన ఆలయం కమిటీ సభ్యులకు, భక్తులకు, పరిషత్ సభ్యులకు గజవల్లి నాగ పవన్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయ కమిటీ సభ్యులు రెడ్డి బంగారయ్య,, కాళ్ల కోటేశ్వరరావు, గుడిపాటి కోటేశ్వరరావు, వాసు, పరిషత్ సభ్యులు గోనుగుంట్ల ఘంటారావు, వీరభద్రాచారి, భవనాసి సాంబశివరావు, కొలిశెట్టి సుబ్బారావు, అనసూర్య మరియు పట్టణ ప్రముఖులు భక్తులు పాల్గొన్నారుద.



# నేడు పట్టణ పరిధిలో విద్యుత్ కోత

**తెనాలి, మేజర్ న్యూస్ :** విద్యుత్ లైన్ల మరమ్మత్తుల కారణంగా పట్టణ పరిధిలోని గంటావారి వీధి, మొతబావి, తాడిబోయిన వారివీధి, వేణుగోపాలస్వామి వీధి, హెచ్డీఎఫ్సి బ్యాంకు రోడ్డు, నెహ్రూ రోడ్డు తదితర ప్రాంతాల్లో విద్యుత్ కోత ఉంటుందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బోరుగడ్డ అశోక్ కుమార్ తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం నాలుగు గంట వరకు విద్యుత్ కోత ఉంటుందని చెప్పారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న ముంతాజ్




**పెదకూరపాడు మేజర్ న్యూస్:** పాటిబండ్ల గ్రామంలో అంగన్వాడీ పాఠశాల లో నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలు ముంతాజ్ పాల్గొన్నారు. చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.భావి భారత పౌరులుగా ఎదగాలంటే చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె కాంక్షించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ షేక్ పెదహిమాంబి,అంగన్వాడి కార్యకర్త విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రమాబాయి అంబేద్కర్ త్యాగం నిరూపమానం




**సత్తనపల్లి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని భీమవరం గ్రామంలో ప్రాథమిక పాఠశాల లో హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాత రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ మంచి నడవడిక విలువలతో కూడిన విద్యను అభ్యసించి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వెనక తన రమాబాయి అంబేద్కర్ త్యాగం నిర్పమానమన్నారు. ప్రతి పురుషుడి జీవితంలో సగభాగం తల్లి పాత్ర సగభాగం భార్య పాత్ర ఉంటుందన్నారు. అలాగే విద్యార్థి దశ నుంచే చెడు అలవాట్లకు దూరంగా ఉండి భవిష్యత్తుకు ప్రణాళికలు వేసుకోవాలని అన్నారు. హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు ఆధ్వర్యంలో మాత రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించి అనంతరం 60 మంది విద్యార్థులకు టేబుల్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది జరిగింది . ఈ కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు త్రినాథ్ ,రోహిత్, పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.



## గురజాల మండలం తేలుకుట్ల గ్రామం నందు మీ భూమి మీ హక్కు రాజముద్ర తో పట్టాదారు పాసుపుస్తకం పంపిణీ



**గురజాల మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, గురజాల మండలం, తేలుకుట్ల గ్రామం నందు రాష్ట్ర వ్యాప్తంగా గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "మీ భూమి – మీ హక్కు రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ" కార్యక్రమంలో భాగంగా అర్హత కలిగిన భూమి యజమానులకు ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ" కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు , గురజాల ఆర్.డి.వో మురళీకృష్ణ , గురజాల నియోజకవర్గ పరిశీలకులు కల్లం రాజశేఖరరెడ్డి మరియు గురజాల మండల తహసిల్దార్ నెమలిపురి దుర్గేశ్వరరావు ఆర్డబ్ల్యూఎస్ డిఈ వెంకటేశ్వర్లు , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సురేష్ మరియు తదితరులు పాల్గొని అర్హత కలిగిన భూమి యాజమానులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చెయ్యటం జరిగింది.

## గుంటూరు లాబరేటరీకి ఎన్ ఎబిఎల్ హోదాకై కృషి చేస్తా



**గుంటూరు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, డాక్టర్ మనజీర్ జీలాని సమూన్, గుంటూరు వారు పురుగుమందుల పరీక్షా లాబరేటరీ, గుంటూరు కార్యాలయమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ లో భాగంగా పురుగుమందుల శాంపిల్స్ పరీక్షా విధానము, విశ్లేషణ ఫలితములు ఇన్ సైట్ యాప్ లో నమోదు చేయడం గురించి సి.హెచ్. తిరుమల దేవి, సహాయ వ్యవసాయ సంచాలకులు లాబరేటరీ యనలిస్ట్ లను అడిగి తెలుసుకున్నారు. పురుగుమందుల శాంపిల్స్ యానాలిసిస్ విధానమును వివిధ పరికరములుతో చేయుట గురించి పర్యవేక్షించారు.పురుగు మందుల అవశేషాల విశ్లేషణ చేయుటానికి కావలసిన వనరుల గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరలో లాబరేటరీ ని ఆ దిశలో ఏర్పాటుచేయుట గురించి సూచించారు. త్వరలో లాబరేటరీకి ఎన్ ఎ బి ఎల్ (నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్) వచ్చేలాగా కృషి చేయాలని తెలియచేసారు.

## గురజాల మండలం తేలుకుట్ల గ్రామం నందు జలజీవన్ మిషన్ ప్రారంభం



**గురజాల మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, గురజాల మండలం తేలుకుట్ల గ్రామం నందు "జల జీవన్ మిషన్ నిధులతో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ నీటి సరఫరా & పారిశుధ్య శాఖ వారి ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా ప్రాంతమునకు త్రాగునీరు సరఫరా ప్రాజెక్ట్ రూ.1200 కోట్ల రూపాయలు అంచనాలో భాగంగా రూ.1,20,00,000/-(ఒక కోటి ఇరవై లక్షల) రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న 1,20,000 లీటర్ల సామర్థ్యం వున్న (ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయిర్) వాటర్ ట్యాంక్ నిర్మాణం, పైప్ లైన్లు మరియు ఇంటింటికి కుళాయిల ఏర్పాటు కొరకు శంకుస్థాపన కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు గురజాల ఆర్.డి.వో మురళీకృష్ణ గురజాల నియోజకవర్గ పరిశీలకులు కల్లం రాజశేఖరరెడ్డి మరియు గురజాల మండల తహసిల్దార్ నెమలిపురి దుర్గేశ్వరరావు ఆర్డబ్ల్యూఎస్ డిఈ వెంకటేశ్వర్లు , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సురేష్ మరియు తదితరులు పాల్గొని కొబ్బరికాయ కొట్టి (ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయిర్) వాటర్ ట్యాంక్ నిర్మాణం, పైప్ లైన్లు మరియు ఇంటింటికి కుళాయిల ఏర్పాటు కొరకు శంకుస్థాపన చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా పాతపాటేశ్వరమ్మ అమ్మవారి దేవాలయం నందు పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని ఈమని గ్రామంలో మూడు లక్షల 57,712 రూపాయలముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బాధితుని ఇంటికి వెళ్లి కూట మి నాయకులు అందజేశారు .మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అనారోగ్యంతో బాధపడుతున్న ఈడేపల్లి వరప్రసాద్ కు మంజూరైన చెక్కును అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరుకు కృషి చేసిన నారా లోకేష్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, పార్టీ అధ్యక్షులు కాబోతు దేవదాస్, జి జనార్ధన్, కే కృష్ణ ,ఏ రవి చంద్, సిహెచ్ యేసు పాదం తదితరులు పాల్గొన్నారు.

# పాటిబండ్ల గ్రామంలో ప్రజల వద్దకు ప్రవీణ్ పర్యటన





**పెదకూరపాడు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పాటిబండ్ల గ్రామంలో వందరోజులు 100 గ్రామాలు కార్యక్రమంలో భాగంగా 39 వ రోజు పాటిబండ్ల లో ఏర్పాటుచేసిన గ్రామసభలో పెద్దకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు.పాటిబండ్ల నుండి పాములపాడు వరకు రెండు కోట్ల పది లక్షల రూపాయల తో ఏర్పాటు చేయనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.అనంతరం గ్రామసభలో పాల్గొని ప్రజల వద్ద నుంచి వినతి పత్రాలను స్వీకరించి, పొలం పట్టాదారు పాస్ పుస్తకములను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వెన్న సాంబశివరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, సొసైటీ అధ్యక్షులు ఏటుకూరి రత్న కుమార్ పాటిబండ్ల బాలయ్య,షేక్ ముంతాజ్, పాటిబండ్ల శివమ్మ,గ్రామ పార్టీ అధ్యక్షులు ఏరువ బాలిరెడ్డి, గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వామపక్ష పార్టీల సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## - మేకపోతుల శ్రీనివాసరెడ్డి



**మాచర్ల మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ఈ నెల 12న వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని స్థానిక సిపిఐ కొమెర వీరాస్వామి భవన్ లో శనివారం అఖిలపక్ష సమావేశం జరిగింది. సమావేశానికి సిపిఐ మాచర్ల ఏరియా సెక్రటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి, సిపిఎం నాయకులు ఎస్ ఆంజనేయులు నాయక్, సిటియు నాయకులు అబ్రహం లింకన్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు దాశి మల్లికార్జునరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో కార్మికులకు సంక్షేమం కరువైందన్నారు. కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసి కార్మికుల సంక్షేమానికి పాటుపడాల్సిన ప్రభుత్వాలు ఆ దిశలో కనబడటం లేదన్నారు. ఎన్నో ఏళ్ల ఉద్యమాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను, ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ వాటిని నిర్వీర్యానికి పాల్పడటం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణకు పాల్పడటం లో అర్థం లేదన్నారు. కార్మికుల హక్కులను కాల రాసేందుకు తెచ్చిననాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మికుల శ్రమను దోచేలా చట్టాలను మార్పు చేసి, కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు ప్రధాని మోడీ కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నట్లు వారు ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా చేపట్టిన సార్వత్రిక సమ్మెకు ప్రజలు అభిమానులు కార్మికులు రైతులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. సమావేశంలో సిపిఐ టౌన్ సెక్రటరీ మిద్దపోగు బాబురావు, ఎంసిపిఐ నాయకులు బండ్ల మహేష్, కొణపర్తి బ్రహ్మచారి, దొడ్డ చందు, వెంకటేష్, ఎంఎస్ రెడ్డి, డేవిడ్, ప్రకాష్, కిరణ్ కుమార్, బాబు, కన్నయ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు పరీక్ష ప్యాడ్ లను అందజేసిన శ్రీ వేద కోచింగ్ ఇన్స్టిట్యూట్ యాజమాన్యం





**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాల నందు బెజవాడ చారిటబుల్ ట్రస్ట్ అధినేత బెజవాడ వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో,ఎం టీ ఎస్ జిల్లా ప్రెసిడెంట్ బోడేపూడి శ్రీనివాసరావు సహాయ సహకారాలతో నర్సరావుపేట కు చెందిన శ్రీవేద కోచింగ్ ఇన్స్టిట్యూట్ అధినేత చావా వెంకటేశ్వరరావు 250 మంది విద్యార్థినీలకు ఎగ్జామ్ ప్యాడ్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బెజవాడ వెంకట నాగేశ్వరరావు మాట్లాడుతూ శ్రీవేద ఇనిస్ట్యూట్ అధినేత చావా వెంకటేశ్వర రావు ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ తన కోచింగ్ సెంటర్లో నామమాత్రపు ఫీజుతో లాడ్జింగ్ అండ్ బోర్డింగ్ ఏర్పాటు చేస్తూ అత్యంత నైపుణ్యం కలిగిన అధ్యాపకులచే కోచింగ్ అందించి పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ లలో వందల సీట్లను సాధింప చేశారు ఈ విషయంలో చావా వెంకటేశ్వర రావు అభినందనీయులు అని ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలను మునుముందు చేస్తూ వారి జీవితాన్ని సాఫల్యం చేసుకోవాల్సిందిగా కోరుకుంటున్నాను అని పలికారు, ప్రధానోపాధ్యాయురాలు బి శైలజ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న వెంకటేశ్వరరావు, బెజవాడ వెంకట నాగేశ్వరరావు ను అభినందిస్తూ మా గర్ల్స్ హైస్కూల్ను ఎంచుకొని విద్యార్థినీలకు ప్యాడ్ లను అందజేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చావా వెంకటేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థినిలు నైతిక విలువలను పెంపొందించుకొని మంచి ఆలోచనతో వారి జీవితాన్ని ఆనందమయంగాను అందంగాను తీర్చిదిద్దుకోవాలని అది మీ చేతుల్లోనే ఉంటుందని హితవు పలికారు. స్థానిక కౌన్సిలర్ రెడ్డి నాగ పద్మ మాట్లాడుతూ ఈరోజుల్లో అనేకమంది విద్యార్థినీలు సోషల్ మీడియాకు బానిసలుగా మారి వారి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని సోషల్ మీడియాను అవసరం మేరకు వాడుకొని ముందుకు సాగాలని ఏదైనా అనుకోని సంఘటనలు జరిగితే ప్రధానోపాధ్యాయురాలు ద్వారా మాకు తెలియజేస్తే వాటిని అడ్డుకుంటామని విద్యార్థినులకు ధైర్యం చెప్పారు, చంద్రశేఖర్ మాట్లాడుతూ 250 మంది విద్యార్థినీలకు ప్యాడ్లను అందించిన వెంకటేశ్వరరావు దీనికి సహాయ సహకారాలు అందించిన బెజవాడ వెంకట నాగేశ్వరరావు కి బోడేపూడి శ్రీనివాసరావు కి, రెడ్డి నాగ పద్మ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ విద్యార్థినీలు ఇలాంటి కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని మునుముందు మీరు కూడాను ఇలాంటి కార్యక్రమాలను అలవర్చుకోవాలని,మార్చిలో జరగబోయే పరీక్షలలో మంచి మార్కులను సాధించి పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పలికారు. ఈ కార్యక్రమంలో ఎం టీ ఎస్ రఘు మాస్టర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఓ ఆర్ ఆర్ పై రైతులలో వ్యక్తం అవుతున్న భిన్నాభిప్రాయాలు

**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :**దుగ్గిరాల మండలం లో ఔటర్ రింగ్ రోడ్డు వస్తుందంటూ ప్రజలలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి .మండలంలోని ఐదు గ్రామాల్లో ఓఆర్ఆర్ పరిగెత్తనుండడంతో ఒకవైపు రైతులు ,మరోవైపు ప్రజలు ఆవేదన చెందుతున్నారు .ఔటర్ రింగ్ రోడ్డు వలన పచ్చ పచ్చని సస్యశ్యామలమైన పైరులను అందజేసే పచ్చటి వ్యవసాయ భూములను కోల్పోవడం జరుగుతుందని రైతులు లబోదిబోమంటున్నా రు .పర్యావరణ ప్రభావం అధికంగా ఉంటుందని భారీ భూ సేకరణ జరుగుతుందనే అభిప్రాయం వల్ల రైతు నష్టపోవడం జరుగుతుందని ఆందోళన చెంచుచున్నారు .భూముల భారీ భూసేకరణ వల్ల అవసరం దాని కంటే అధికంగా భూమిని సేకరిస్తార.నే వాదన.గ్రామాల్లో బలంగా వినబడుతుంది . . నేషనల్ హైవే ప్రకారం 60 నుండి 70 మీటర్లు ఓఆర్ ఆర్ కు అవసరం కాక 250 మీటర్ల మేరకు భారీగా భూసేకరణ జరుపుతారనే వాదనతో రైతులు కంగు తింటున్నారు .భారీ భూసేకరణ వలన రైతుకు లాభం కంటే నష్టమే అధికంగా ఉంటుంద నే వాదన వినవస్తుంది. మండలంలోని చిలువూరు ,కంఠంరాజు కొండూరు ,పెనుమూ లి దుగ్గిరాల ,ఈమని ప్రాంతాలలో భూసేకరణ జరిగితే. ఆయా గ్రామాల్లోని రైతులకు నష్టం జరుగుతుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. భూసేకరణ వల్ల ధరలు పడిపోతాయని ప్రభుత్వ ధరల వలన రైతుకు నష్టం వాటిల్లుతుందంటున్నారు .2013 ల్యాండ్.పూ లింగ్ ప్రకారం నష్టపరిహారం అందివ్వాలని, అదేవిధంగా ఓఆర్ కు అవసరమైన మేరకే భూమిని సేకరించాలని అధికంగా తీసుకోకూడదని అంటున్నట్లు వినికిడి. ఓ ఆర్ ఆర్ పై రైతులు సమాయత్తం అయ్యేందుకు, రైతుల అభిప్రాయాలను వ్యక్తం చేసేందుకు ఇప్పుడిప్పుడే గ్రామాల్లో కదలక మొదలవుతుంది. కాగా ఓ ఆర్ వల్ల నగర ప్రయాణాన్ని. సులభతరం చేసినప్పటికీ ప్రధానంగా భూసేకరణ ,ప్రమాదాలు పర్యావరణ నష్టం అధిక టోల్ ఫీజు రూపంలో కొన్ని ప్రతికూలతలను అనుభవించాల్సి ఉండగా. మరోవైపు ఔటర్ రింగ్ రోడ్డు వలన శివారు ప్రాంతాలను ఒకదానికొకటి అను సంధానించడానికి ఔటర్ రింగ్ రోడ్డు ఉపయోగా పడుతుండగా మరోవైపు భారీ భూసేకరణ జరగనుండడంతో రైతులు నష్టపోవాల్సి వస్తుందేమోనన్న. అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

## ఈనెల 12వ తేదీన జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చెయ్యండి అని పిలుపునిచ్చిన ఉలవపూడి రాము



**వినుకొండ మేజర్ న్యూస్** : శనివారం ఉదయం 11 గంటలకు వినుకొండ వ్యవసాయ మార్కెట్ వద్ద రైతులతో సమావేశమై న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ జరుగుకు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సమ్మె ఒక్క ఉద్దేశం మనదేశంలో కొన్ని దశాబ్దాల క్రితం కార్మికులు ప్రాణాల్ని సైతం లెక్కచేయకుండా పోరాడి సాధించుకున్న చట్టాలను నరేంద్ర మోడీ సర్కారు వాటిని విభజించి కార్మికుల హక్కులను కాల రాయాలని చూస్తున్నాడని పని భారాన్ని పెంచుతున్నాడని అదేవిధంగా మన దేశానికి ఆహార ధాన్యాలు పండించి పెట్టే రైతులను రైతుల యొక్క హక్కులను కాలరాశి రైతులకు వ్యవసాయాన్ని దూరం చేసి కార్పొరేట్ శక్తులకు వ్యవసాయాన్ని అప్పజెప్పి వారి ద్వారా లబ్ధి పొందాలని చూస్తున్న నరేంద్ర మోడీ సర్కారుకు వ్యతిరేకంగా తలపెట్టిన సార్వత్రిక సమ్మెను మన పల్నాడు జిల్లాలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని మన హక్కుల్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి ఈ సమ్మెను విజయవంతం చేయాలని రాము రైతులకు కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు ముట్లూరి బాలస్వామి కాకర్ల పెద్దారావు . అశోకు. ఏడుకొండలు. సైదులు. లక్ష్మణరావు. వాసు. వెంకటేష్. శ్రీనివాస్ రెడ్డి. బాలయ్యా. నాగేశ్వరావు. మల్లికార్జున రావు. తదితరులు పాల్గొన్నారు.

# 9న ఏపీవో ఆఫీస్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి

## - వ్యవసాయక కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వైదన వెంకట్ పిలుపు

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :**భారతదేశ చరిత్రలో గ్రామీణ కష్టజీవుల బతుకులకు ఎంతో మేలు చేసిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి ఒక చారిత్రక సందిగ్ధంలో పడేసిందని వ్యవసాయ కార్మిక జిల్లా ప్రధాన కార్యదర్శి వైదన వెంకట్ అన్నారు. దశాబ్దాలుగా కమ్యూనిస్టు పార్టీలు వ్యవసాయ కార్మిక సంఘాల పోరాటాలతో "పనైనా చూపండి- తిండైనా పెట్టండి" అనే నినాదంతో పోరాటాలు చేసిన సందర్భంగా 2004లో వామపక్ష పార్టీల భాగస్వామ్యంతో అధికారంలోకి వచ్చిన యూపీఏ ప్రభుత్వం గ్రామీణ పేదలు వలస వెళ్లకుండా ఉన్న గ్రామాల్లోనే పనులు కల్పించాలని, పార్లమెంట్లో వామపక్ష పార్టీల ఎంపీల కృషితో యూపీఏ ప్రభుత్వం జాతీయ సలహా మండలిని ఏర్పాటు చేసి గ్రామీణ ఉపాధి చట్టం ముసాయిదాను రూపొందించమని కోరింది అని అన్నారు. అటువంటి ఉపాధి కూలీలకు నష్టం చేసే వి బి- జి - రామ్- జి చట్టాన్ని రద్దుచేసి పాద చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 1 నుండి 8 వరకు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ఏపీ మహిళా సమైక్య ఆధ్వర్యంలో 9వ తేదీన ఏపీఓ ఆఫీసుల ముందు జరిగే ధర్నాలు జయప్రదం చేయాలని వెంకట్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి వైదన వెంకట్, పిడుగురాళ్ల మండల సి పి ఐ కార్యదర్శి ఆక్కినపల్లి, ఆదర్శనగర్ కార్యదర్శి ఏలె వెంకట రమణ, పాణిదెం కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనుల నాణ్యత ప్రమాణాలను దగ్గరుండి పర్యవేక్షించాలి

## నగర కమిషనర్ కె.మయూర్ అశోక్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను నిర్దేశిత ప్రమాణాలు పాటిస్తూ, గడువు మేరకు పూర్తి చేసేలా ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. శనివారం నల్లపాడు మెయిన్ రోడ్ నుండి రైల్వే స్టేషన్ రోడ్ లో జరుగుతున్నమేజర్ డ్రైన్ నిర్మాణ పనులు, తెలగమాంబ చెరువుని పరిశీలించి, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నల్లపాడు రైల్వే స్టేషన్ రోడ్ లో జరుగుతున్న మేజర్ డ్రైన్ నిర్మాణ పనులను ఎమినిటి కార్యదర్శులు, ఏఈ దగ్గర ఉండి పర్యవేక్షణ చేయాలన్నారు. డ్రాయింగ్ మేరకు పనులు నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాలన్నారు. సిసి డ్రెయిన్ కనుక క్యూరింగ్ పక్కాగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నల్లపాడు తెలగమాంబ చెరువులో జరుగుతున్న జంగిల్ క్లియర్ ని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకొని, 2 రోజుల్లో రెవెన్యూ, ఇరిగేషన్, జీఎంసి అధికారులతో సంయుక్త సమావేశం నిర్వహించాలని ఎస్ఈ, సిపిలను ఆదేశించారు. చెరువు దగ్గరలోని వెంచర్ ని పరిశీలించి, పూర్తి వివరాలను నివేదిక రూపంలో అందించాలని సిటి ప్లానర్ ని ఆదేశించారు. వార్డ్ సచివాలయ కార్యదర్శులతో మాట్లాడుతూ యూనిఫైడ్ సర్వే, ఆస్తి పన్ను వసూళ్లు నూరు శాతం పూర్తీ చేయాలన్నారు. ప్రజారోగ్య అధికారులతో మాట్లాడుతూ చెత్త తరలింపు వాహనాలు తప్పనిసరిగా చెత్త రోడ్ల మీద పడకుండా కవర్ చేయాలన్నారు. పర్యటనలో సిపి రాంబాబు, ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఈఈలు సుందర్రామిరెడ్డి, విష్ణు, డిసిపి సూరజ్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



# అనాధ శవాలకు అంతక్రియలు



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ ఆదర్శ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సభ్యులు శనివారం అనాధ శవాలకు అంతక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నాయకులు పివి. సురేష్ బాబు, పువ్వాడ కృష్ణలు మాట్లాడుతూ వినుకొండ పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్డు కాశీనాయన ఆశ్రమం వద్ద, వినుకొండ రైల్వే ట్రాక్పై గుర్తుతెలియని వ్యక్తిలు గత నాలుగు రోజుల క్రితం మృతి చెందారు. రైల్వే పోలీసులు, వెనుకొండ పట్టణ పోలీసులు మృతదేహాలను వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మార్చురీలో ఉంచి మృతుల ఆచూకీ ప్రయత్నించిన ఆచూకీ లభించలేదు. సమాచారం తెలుసుకున్న ఆదర్శ ఫౌండేషన్ సభ్యులము ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని పోలీసుల అనుమతితో మృతదేహాలను సందర్శించి అనాధ శవాలను స్వయంగా స్మశానానికి తరలించి అంతక్రియలు చేసినట్లు వారు తెలిపారు. ఆదర్శ ఫౌండేషన్ సభ్యులు మానవతా దృక్పథంతో ఇప్పటికి అనేక అనాధ శవాలకు అంతక్రియలు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు అక్బర్ బాషా, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

## గురజాల మండలం దైదబిలం వద్ద మహాశివరాత్రి పురస్కరించుకొని వచ్చే భక్తులకు వసతి భద్రత ఏర్పాట్లపై సమీక్ష



**గురజాల మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, గురజాల మండలం, దైద బిలం అమరలింగేశ్వర స్వామి వారి దేవాలయం ప్రాంగణం నందు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆర్డీవో మురలీకృష్ణ , నెమలిపురి దుర్గేశ్వరరావు మహాశివరాత్రి పర్వదినం సందర్బంగా దర్శనానికి వచ్చే భక్తులకు చేస్తున్న వసతి మరియు భద్రతా ఏర్పాట్లను గురించి సంబంధిత అధికారులతో సమీక్షించటం జరిగింది. ఈ మహాశివరాత్రి సందర్భంగా దర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ సిబ్బందికి, పార్టీ కార్యకర్తలు మరియు వాలంటీర్లు చూసుకోవాలని పలు సూచనలు చేయడం జరిగింది.

## గురజాల మండలం పులిపాడు గ్రామం నందు ఓపెన్ జిమ్ ప్రారంభం



**గురజాల మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, గురజాల మండలం పులిపాడు గ్రామం నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ మరియు పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించటం జరిగింది.

## హైకోర్టు, హ్యూమన్ రైట్స్ కమిషన్లకు ఫిర్యాదు




**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :**మూసివేసిన పాఠశాలను ప్రారంభించాలని హైకోర్టు, హ్యూమన్ రైట్స్ కమిషన్లకు శనివారం ఏపీ ఎమ్మార్పీఎస్ లీగల్ సెల్ కన్వీనర్, న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ ఫిర్యాదు చేశారు. చిలువూరు, తుమ్మపూడి గ్రామాల మధ్యలో సుమారు 600 మంది విద్యార్థులు విద్యా హక్కుల చట్టం కోల్పోతున్నారని, కావున ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మంజూరు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు విద్య హక్కు చట్టాన్ని రక్షణ కల్పించాలని కోరారు.

## తూర్పు ఎమ్మెల్యే ని కలిసిన బీజేపీ నాయకులు



**గుంటూరు మేజర్ న్యూస్ :** బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు నేతృత్వంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు నసీర్ అహ్మద్ ని శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూల మొక్కను మిర్చియార్డ్ డైరెక్టర్ కూతురు శ్రావణ కుమారి, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్ లు అందజేశారు. శాసనసభ్యులు నసీర్ అహ్మద్ వీరిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నగరంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించడం జరిగింది అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గంలో కూటమి పార్టీలు మరింత సమన్వయంతో కలసి పని చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు జిల్లా కార్యదర్శి సురేష్ జైన్ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు షేక్ సాంబశివరావు జితేంద్ర గుప్తా మైలవరపు ప్రవీణ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సహస్ర దీపాలంకరణ ఉత్సవం



**మంగళగిరి, మేజర్ న్యూస్:** నగరంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దిగువ సన్నిధిలో నూతనంగా నిర్మించబడిన రాతి మండపంలో శనివారం రాత్రి సహస్ర దీపాలంకరణ ఉత్సవం (ఊంజల్ సేవ) సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. తాడేపల్లి కి చెందిన కే లక్ష్మీనరసింహ మల్లీశ్వరి దంపతులు కైంకర్య పరులుగా వ్యవహరించగా ఆలయ కార్య నిర్వహణ అధికారి కోగంటి సునీల్ కుమార్ పర్యవేక్షించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అన్నక్యాంటీన్లలో పరిశుభ్రత పాటించాలి
## నగర కమిషనర్ కె.మయూర్ అశోక్



**గుంటూరు మేజర్ న్యూస్ :** అన్నక్యాంటీన్లలో పరిశుభ్రత పాటించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. శనివారం చుట్టగుంట సెంటర్ లోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలోని అన్న క్యాంటీన్లలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆహార సరఫరా సమయంలో కింద పడకుండా, సరఫరా అనంతరం పరిసరాలను శుభ్రం చేయాలన్నారు. ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి, ఆహార నాణ్యత, రుచిపై అడిగి తెలుసుకొని, ఏమైనా సమస్యలు ఉంటే తెలియచేయడానికి ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## 20 మంది సెక్రటరీలకు షోకాజ్ నోటీసులు

- సర్వే విధుల్లో అలసత్వంపై
- కమిషనర్ మయూర్ అశోక్ సీరియస్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకముగా చేపట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన 20 మంది వార్డు సచివాలయ కార్యదర్శులకు శనివారం షోకాజ్ నోటీసులు జారీ చేశామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజూ నిర్దేశించిన లక్ష్యం మేరకు 100 శాతం సర్వే పూర్తి చేయాలని పలుమార్లు టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించినప్పటికీ, పలువురు సెక్రటరీలు లక్ష్యం కంటే చాలా తక్కువ స్థాయిలో సర్వే పూర్తి చేసినట్లు గమనించడమైనదన్నారు. 20 మంది సెక్రటరీలు తమ విధుల పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం గుర్తించామన్నారు. ఇప్పటికే నోడల్ అధికారులు కూడా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నారన్నారు.

## గుండె స్పందనలో అసాధారణలు ప్రాణాంతకం
## - డాక్టర్ జి .సోమశేఖర్ ,గుండె వైద్య నిపుణులు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుండె స్పందన లయబద్ధంగా ఉంటుందని ,ఆ....లయ బద్ధ స్పందనలో అసాధారణతలు చోటు చేసుకుంటే ప్రాణాంతకం అవుతాయని ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ జి. సోమశేఖర్ అన్నారు. శుక్రవారం సాయంత్రం జిఎంఎ హాల్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు శాఖ "గుండె స్పందనలో అసాధారణతలు నిర్ధారణ - చికిత్స విధానాలు" అనే అంశంపై వైద్యులకు నిర్వహించిన సీ.ఎం. ఈ కార్యక్రమంలో డాక్టర్ సోమశేఖర్ పాల్గొని ప్రసంగించారు. సభకు గుంటూరు ఐఎంఎ గుంటూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ టి. సేవకుమార్ అధ్యక్షత వహించారు .డా. జి. సోమశేఖర్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ నేడు కారణాలు ఏవైనా గుండె స్పందనలలో అసాధారణతలు పెరిగిపోతున్నాయన్నారు. గుండె సాధారణంగా కొట్టుకునే వేగం కంటే ఎక్కువగా కొట్టుకోవడం లేదా తక్కువగా కొట్టుకోవడం ... అంతేకాక ఇలా కొట్టుకోవడంలో కూడా లయ బద్ధతపోయి అసాధారణంగా కొట్టుకోవడం జరుగుతుందన్నారు .గుండె స్పందనను ప్రేరేపించే గుండెలోనిసహజసిద్ధ ఎలక్ట్రికల్ వ్యవస్థలో అసాధారణతలే అందుకు కారణమన్నారు .ఈ అసాధారణతలకు ఇతర గుండె జబ్బులే కారణమనువుతున్నాయి అన్నారు .గుండె కొట్టుకోవడంలో అసాధారణతలు తొలి దశలోనే,గుర్తించి, చికిత్స చేయడం నేడు సాధ్యమవుతుందన్నారు. గుండె కొట్టుకునే వేగం తగ్గిన వారిలో "ఫేస్ మేకర్" అమర్చడం ద్వారా చికిత్స చేయడం జరుగుతుందన్నారు. గుండె దడ, నిదానంగా గుండె కొట్టుకోవడం ,తూలుడు రావడం, నీరసం , నిస్సత్తువ వంటి లక్షణాలు గుండె జబ్బుల వ్యాధులతో పాటు గుండె కొట్టుకునే వేగంలో మార్పులు గల వారిలో కూడా ఈ లక్షణాలు ఉంటాయన్నారు .వెంటనే వైద్యులను సంప్రదించడం ద్వారా ప్రాణాపాయం నుండి కాపాడవచ్చునన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మరో కార్డియాలజిస్ట్ డాక్టర్ బి. బుచ్చిబాబు మాట్లాడుతూ పే స్ మేకర్లలో కూడా అనేక కొత్త రకాలు వచ్చాయన్నారు .ఇవి ఆ వ్యక్తులలో గల గుండె స్పందన లోని లోపాలను బట్టి అమర్చటం జరుగుతుందన్నారు. కార్డియాలజిస్ట్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ సాధారణ గుండె స్పందన విధానంలో కృత్రిమ ఫేస్ మేకర్ స్పందనను అనుసంధానం చేయడంలో క గుండెజబ్బుల వైద్య నిపుణుని పాత్ర కీలకమైందన్నారు .సీఎంఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్డియాలజిస్ట్ డాక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ ఫేస్ మేకర్ అవసరం అవుతున్న రోగుల సంఖ్య నేడు బాగా పెరిగిపోతున్నారన్నారు .గుండె జబ్బుల విషయంలో ప్రజలు ముందు జాగ్రత్తలతో అప్రమత్తంగా ఉండాలన్నారు. సభలో పాల్గొన్న గుంటూరు ఐఎంఎస్ శాఖ కార్యదర్శి డాక్టర్ బి. సాయికృష్ణ మాట్లాడుతూ వైద్యులందరికీ గుండె స్పందనలోని అసాధారణ తలను గుర్తించడానికి ,చికిత్సకు ప్రోత్సహించడానికి ,బాధితుల ప్రాణాలను కాపాడాలని లక్ష్యంతోనే ఇలాంటి అంశాలపై సీఎంఈ కార్యక్రమాలను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిర్వహిస్తోందన్నారు. వైద్యులందరూ ఈ అవకాశాలు వినియోగించుకొని రోగులకు అత్యాధునిక చికిత్స అందించలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ వైవిఎస్ ప్రభాకర్ ,డాక్టర్ జి .రామకృష్ణ డాక్టర్ ఎం. నాగేశ్వరరావు డాక్టర్ బి బి అప్పారావు డాక్టర్ వైవిఅప్పారావు డాక్టర్ డి.అమర్ ,ఐఎంఏ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**మంగళగిరి, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను టీడీపీ నాయకులు శనివారం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఇందిరానగర్‌కు చెందిన ప్రత్తిపాటి కిశోర్‌రాజుకు రూ. 1.26 లక్షలు, అనుముల హరిచందనకు రూ. 76,310, టిడ్కోగృహసముదాయానికి చెందిన నందం వెంకటేశ్వరరావుకు రూ. 68,300, టిప్పర్లబజార్‌కు చెందిన షేక్ ముంతాజ్‌కు రూ. 27,650, ద్వారకానగర్‌కు చెందిన నాగవరపు హరితకు రూ. 34,041, శ్రీలక్ష్మినరసింహాస్వామికాలనీకి చెందిన నక్క వెంకటరమణకు రూ. 68 వేలు, కుప్పురావుకాలనీకి చెందిన దామర్ల శ్రీబాబుకు రూ. 30వేలు, వాసి శ్రీనివాసరావుకు రూ. 65,918, గంపాల నూకరాజుకు రూ. 20, 227, మార్కెండేయకాలనీకి చెందిన కలవకొల్లు భూలక్ష్మికి రూ. 75 వేల విలువైన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు ఆపన్న హస్తంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు వాసా పద్మ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు, షేక్ ఫిరోజ్ (ఖాదర్ వలీ), రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, బట్టు చిదానందశాస్త్రీ, 20వ వార్డు అధ్యక్షులు బట్టు మోహన్ మాల్యాద్రి, 19వ వార్డు అధ్యక్షులు చెల్లూరి వీర వెంకట సత్యనారాయణ, 5వ అధ్యక్షులు జొన్నాదుల వెంకట రామాంజనేయులు, 6వ అధ్యక్షులు పి. నరసింహారావు, 22వ వార్డు అధ్యక్షులు కాసిన కొండలరావు, దుర్గా మల్లేశ్వరి, అన్నం నాగబాబు, ఊట్ల కనక మల్లిఖార్జున రావు, బూదాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంత్రి నారా లోకేష్ చొరవతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామంలో టీడీపీజనసేన నాయకులు శనివారం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం రూ.5,31,640/- విలువైన చెక్కులు అందజేశారు. కుప్పాల సాంబశివరావుకు రూ.2,96,306, కొడాలి విజయకు రూ.94,590, మైలా సామ్రాజ్యానికి రూ.52,912,రావూరి వెంకట సాయి వరప్రసాద్‌కు రూ.45,000, గుండాల తిరుపతయ్యకు రూ.42,832 ల చొప్పున మంజూరయ్యాయి.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, "పేదల కష్టకాలంలో ప్రభుత్వం అండగా నిలవడమే సీఎం రిలీఫ్ ఫండ్ లక్ష్యం.మంత్రి నారా లోకేష్ చొరవతో లబ్ధిదారులకు వేగంగా సహాయం అందుతోంది. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, ప్రతి అవసరమైన కుటుంబానికి ప్రభుత్వ సహాయం చేరేలా కృషి చేస్తాం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు నీలం అంకారావు, నియోజకవర్గ తెలుగు మహిళా అధికార ప్రతినిధి యలమంచిలి పద్మజ, బూత్ కన్వీనర్లు ఆకుల పానకాలరావు, గడదాసు రంగారావు, మల్లాది నటరాజ్ శర్మ, జనసేన నాయకులు గుండాల చిన్న శ్రీనివాస రావు, గడ్డం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంలో నిరుపేదలకు సి.ఎం. రిలీఫ్ ఫండ్ ఒక వరం

## శాసనసభ్యులు యరపతినేని



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** గురజాల నియోజకవర్గంశీ పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయమేది ( సీఎం రిలీఫ్ ఫండ్ ) గురజాల నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాల్లో 2024 నుండి నేటి వరకు అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాలకు వైద్య ఖర్చులు నిమిత్తం మరియు చికిత్స పొందుతూ చనిపోయిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎం రిలీఫ్ ఫండ్ ) నుండి సుమారు 68 మందికి రూ.రూ. 50,20,415లు చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ చెక్కులను గురజాల గౌరవ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు స్వయంగా లబ్ధిదారులకు ఇవ్వడం జరిగినది.

**లబ్ధిదారుల వివరాలు..**

1) కందిబండ వెంకట నారాయణరావు పిడుగురాళ్ల పట్టణం రూ. 2,00,250 .

2) పరిమి ఆదిలక్ష్మి పులిపాడు రూ. 1,48లు 3) చేయకండి సాంబశివరావు తుమ్మలచెరువు 1,43,502లు 4) కావూరి రక్షకుడు చర్లగుడిపాడు రూ. 1,40,000 లు 5 ) నల్లా లక్ష్మి మణికంఠ హేమంత్ కుమార్ గురజాల టౌన్ రూ.1,34,985లు 6) పొట్ల శ్రీను చర్లగుడిపాడు రూ. 1,34,186లు 7) గంగనగుంట నాగేశ్వరరావు మల్లవోలు రూ.1,32,782 లు 8) వజ్రగిరి విజయ దాచేపల్లి టౌన్ రూ. 1,22,220లు 9) కాకర్ల విజయ ( డెత్) ఎ/శీ సాంబయ్య పిడుగురాళ్ల పట్టణం రూ.1,02,202లు 10) సాన వెంకటేశ్వర్లు పాత గణేష్ ని పాడు రూ. 1,00,723 లు ఇలా 68 మందికి చెక్కులు, ఎల్ఓసిలు శాసనసభ్యులు శ్రీనివాసరావు చేతుల మీదగా లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు ముఖ్యమంత్రి కి, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కి ధన్యవాదాలు తెలిపారు. అర్హులైన ప్రతీ కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని, సీఎం చంద్రబాబు నాయుడు కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి దరఖాస్తు చేసుకున్న వెంటనే కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు అందజేయడం జరుగుతుందన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు భరోసా కల్పించే విధంగా నియోజకవర్గంలో పెద్ద కొడుకు వలే ముఖ్యమంత్రి ఆదుకుంటున్నారని శాసనసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కొత్త గణేష్ పాడు లో పలు కుటుంబాలు పరామర్శ ఎమ్మెల్యే



**మాచవరం ,మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, మాచవరం మండలం, కొత్తగణేశునిపాడు గ్రామం నందు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన మల్లెల ధనుంజయ్ రావు చిత్రపటానికి గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించటం జరిగింది. కేజీ పాడు మాజీ సర్పంచ్ చల్లగుండ్ల బిక్షమయ్య మాతృ వియోగంతో బిక్షమయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట గురజాల నియోజకవర్గ టిడిపి పరిశీలకులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ బడి గుంచల వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ పొందూరి నరసింహారావు, ఇన్చార్జి సర్పంచ్ పల్లా నరేంద్ర, మాచవరం వైస్ ఎంపీపీ చల్లగుండ్ల లక్ష్మయ్య (స్వామి), స్థానిక టిడిపి నాయకులు పిల్లుట్లసర్పంచ్ ఎల్ .శివ పార్వతి సాంబశివరావు, జక్కా శ్రీనివాస్ రావు,(వాసు) బడుగుల శ్రీను, ఎన్ .శ్రీనివాసరావు, ఎందూరు సాంబయ్య, తదితరులు ఉన్నారు.

# చెక్ బౌన్స్ కేసులో నిందితునికి రిమాండ్



**తెనాలి, మేజర్ న్యూస్ :** చెక్ బౌన్స్ కేసులో నిందితునికి నాన్ బెయిలబుల్ వారెంట్ అమలు చేస్తూ రిమాండ్ విధిస్తూ ఇంచార్జ్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె వి గోపాల కృష్ణ తీర్పునిచ్చారు. చెక్ బౌన్స్ కేసులో నిందితుడు కొక్కిలిగడ్డ నేహమ్య ను శనివారం ఆయన ముందు హాజరుపర్చారు. నిందితుడిని ఈ నెల 13 వరకు రిమాండ్ విధిస్తూ ఆయన తీర్పును వెలువరించారు. దీంతో నిందితుడిని గుంటూరులోని జిల్లా జైలుకు తరలించారు.

# రజిని అంబేద్కర్ కు ఘన నివాళి




**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** కృష్ణవేణి కళాశాల అధ్యాపకులు బొందా రజిని అంబేద్కర్ ఏడవ వర్ధంతి ని పూర్వ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ దగ్గర శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రజిని అంబేద్కర్ అధ్యాపకులుగా మాత్రమే కాకుండా సామాజిక చైతన్య స్పృహను విద్యార్థులకు అందించడంలో విశేషంగా కృషి చేశారన్నారు. అమరావతి సేవాసమితి ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు తదితరులున్నారు.

# సాధించాలన్న సంకల్పమే అసలైన బలం

- 2025 ఏసియన్ చాంపియన్‌షిప్ గోల్డ్ మెడలిస్ట్, భారత హెప్టాథ్లెట్ నందిని అగసారా
- ప్రతి అపజయం విజయానికి తొలిమెట్టు: విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య
- విజ్ఞాన్‌లో వైభవంగా ముగిసిన మహోత్సవ్2కే26





**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ఉత్సాహం ఉరిమింది. క్రీడా సంద్రంలో యువత తడిసి ముద్దయింది. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి అదరహో అనిపించారు. కళాకారుల సందడి, క్రీడాకారుల అత్యుత్తమ ప్రదర్శనలతో చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ మరోసారి ఆటల మైదానంలో తనదైన ముద్రను చాటుకుంది. యూనివర్సిటీలో మూడు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి మహోత్సవం శనివారం ఘనంగా ముగిసింది. ఆటల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు ట్రోఫీలను, రూ.15 లక్షల నగదు బహుమతులను అందజేశారు. జీవితంలో ఏదైనా సాధించాలనే బలమైన సంకల్పం ఉంటే, ఆకాశమే హద్దుగా రాణించవచ్చు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు తమ ప్రతిభను చాటాలి' అని 2025 ఏసియన్ చాంపియన్‌షిప్ గోల్డ్ మెడలిస్ట్, భారత హెప్టాథ్లెట్ నందిని అగసారా పిలుపునిచ్చారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మూడు రోజుల పాటు నిర్వహించిన 19వ ఎడిషన్ జాతీయ స్థాయి విజ్ఞాన్ మహోత్సవ్ శనివారం అంగరంగ వైభవంగా ముగిసింది. విద్యార్థులందరూ ఎప్పుడు నవ్వుతూ సంతోషంగా, ఎప్పుడూ పాజిటివ్‌గా ఆలోచిస్తూ... వీలైనంత వరకు పక్క వాళ్లతో సంతోషంగా గడపడానికి ప్రయత్నించాలని ఇండియన్ ఫిల్మ్ యాక్టర్ దీక్షిత్ శెట్టి అన్నారు. నేనైతే ఇప్పటివరకు నాకు నచ్చిన పనిని మాత్రమే చేస్తున్నానని తెలియజేసారు.

### ప్రతి అపజయం విజయానికి తొలిమెట్టు: విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య

'క్రీడల్లో ఓటమి అనేది అంతం కాదు, అది మన బలహీనతలను గుర్తించి, బలంగా ఎదిగేందుకు లభించే గొప్ప అవకాశం. ప్రతి అపజయం ఒక విజయంలాంటిదే.. ఎందుకంటే అది మనల్ని రేపటి గెలుపుకు సిద్ధం చేస్తుంది' అని విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన హెప్టాథ్లెట్ నందిని అగసారా ఉద్దేశించి మాట్లాడుతూ, 'నందిని మన దేశానికి, ముఖ్యంగా తెలుగు ప్రజలకు గర్వకారణం. ఆమె సాధించిన విజయాలు మీ అందరికీ స్ఫూర్తినివ్వాలి' అని పేర్కొన్నారు. విజ్ఞాన్స్ మహోత్సవ్ ద్వారా విద్యార్థులకు నూతన అనుభవం పొందే అవకాశం లభించిందని వర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి అన్నారు. అంతేకాకుండా లీడర్‌షిప్ మరియు టీమ్ వర్క్ నేర్చుకోవడం, వివిధ కళా మరియు సాంకేతిక రంగాలలో మెరుగుదల, దేశవ్యాప్తంగా ఉన్న ఇతర కళాశాల విద్యార్థులతో ఇంటరాక్షన్ పెరుగుతుందన్నారు. జాతీయ స్థాయి విజ్ఞాన్ మహోత్సవ్‌లో భాగంగా మొత్తం 80 ఈవెంట్లను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు విలువైన నగదు బహుమతులతో పాటు ట్రోఫీలను అందించారు.

### 250 కు పైగా విద్యాసంస్థల నుంచి వచ్చిన విద్యార్థులు

మహోత్సవ్‌లో పాల్గొనేందుకు పలు రాష్ట్రాలకు చెందిన 250 కు పైగా యూనివర్సిటీలు, కళాశాలల నుంచి విద్యార్థులు తరలివచ్చారు. 20 వేల మందికి పైగా విద్యార్థులు ఆయా క్రీడాంశాల్లో పాల్గొన్నారు. సర్టిఫికెట్లు, మెమెంటోలతో పాటు రూ.15 లక్షల విలువైన నగదు బహుమతులను విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116